# "గజిబిజి జిలేబీ" (ఒంగోలు కథలు -11) - by పార్థు

Back Home

ఈ పేజీని పంపండి

బాబాయిగాడు, బావగాడు, నేను గాంధీ రోడ్ లో జిలేబీ బండి కనిపిస్తే చాలు జేబులు తడుముకునేవాళ్ళం. మా గాంగ్ లో శ్రీరామ్ గాడు హవాలా బాంక్ బైపు అయితే, మిగిలినవాళ్ళంతా "దివాలా" బాంక్ బైపు. వాడి జేబుల్లో చెక్కులుంటే, మా జేబులకి చిల్లులుండేవి. శ్రీరామ్ గాడు మా "ఉత్తుత్తి" బాంక్ మెంబర్స్ కి జేబులకి చిల్లులు పోయి, చిల్లర వచ్చేవరకూ "ఏకషన్ సినిమా లో ఫాకషన్ లీడర్ ముఠా సభ్యులని చూసుకున్నంత శ్రద్ధ గా" చూసే వాడు. జిలేబీ బండి తో అంత అనుబంధం ఏమీ లేదు అప్పటి వరకూ. మరీ రెగ్యులర్ గా కాకపోయినా అప్పుడప్పుడు తినే వాళ్ళం.

ఒక రోజు బావ గాడు, నేను మెస్ లో కడుపునిండా మెక్కి ఇంటి దారి పట్టాం. బండి దగ్గరకి వచ్చేసరికి, వేడి వేడి గా, వృత్తాకారం లో, వళ్ళు నునుపెక్కి, కళ్ళు ఎరుపెక్కి, బెల్లం పాకం లో మరిగి, పళ్ళెం పైకి ఎగిరే ఆ జిలేబి చుట్టల్ని చూస్తూ, లొట్టలు వెయ్యడం మొదలెట్టాం. "కన్నెపిల్ల ని చూసి కమల్ హాసన్ ఆగినట్టు", "కప్ప పిల్లని చూసి కట్ల పాము ఆగినట్టు" ఆటోమేటిక్ గా ఆగిపోయాం. "బావా, జిలేబీలు గుబాళిస్తున్నాయి, వేసేద్దామా?" అన్నాడు వాడు కత్తి రామ్‌దాస్ లెవెల్ లో. "ఆఫర్ వస్తే చాలు లోఫర్ వేషమైనా వేసేస్తా.." అని చూస్తున్న ఫ్లాప్ హీరో లా నేను "సై" అన్నా.

ఇక, జిలేబీ గజిబిజి మొదలైంది. చెరొకటీ తిన్నాం. జిలేబీ రాముడు ఉరుకోలా. బావగాడు పక్క వాళ్ళ ప్లేట్ల వంక పవిత్రం గానూ, నా ప్లేట్ లో చేయి పెట్టి అపవిత్రం గా అరకొర ముక్కలు తుంపి నోట్లో వేసుకోవడం చూసి, "ఏరా!, "కడుపు చించుకుంటే పక్కోడి ప్లేట్ మీద పడుతుందంటారు" ఇలాగే, ఇంకోటి చెప్తే పోలా?" అన్నా, "నువ్వు S అంటే సింహమై పోతా, OS (Oh! yes) అంటే నరసింహమై పోతా అంటూ బాలకృష్ణ స్టయిల్ లో చుట్టలు చుట్టేయడానికి వెళ్ళాడు. లాండ్ మాఫియా వాళ్ళు రిజిస్ట్రేషన్ ప్లేట్లు మార్చినట్టు , జిలేబి ప్లేట్స్ మార్చుకుంటూ రుబ్బుడు కార్యక్రమం కొనసాగించాము కొంత సేపు, అలసిపోయిన ఆత్మారాముడు "ఆపండెహే ఇక" అని కసురుకునేదాకా.

"ఎనిమిది రూపాయలట్రా?" చెప్పాడు బావగాడు చిన్నగా. "అవా" అన్నా "కిల్లర్" పోస్టర్ వంక కసి గా చూస్తూ (ఊహించినంత హిట్ అవ్వలేదని కోపం).

"ఇచ్చేస్తావా?" అన్నాడు KCR తెలంగాణా కావాలన్నంత ఈజీ గా.

"ఏం నీ దగ్గర లేవా?" అన్నాను.

"వుంటే చిన్న చుట్టలేం ఖర్మ పెద్ద చుట్టలే చెప్పే వాడ్ని కదా, ఏం నువ్వే మీ తేలేదా?" అన్నాడు.

"తేలేక కాదు డబ్బులు లేక" అన్నా.

"మంచావు కాదురా బావా, నువ్వు S అన్నావంటే, నీ దగ్గర వున్నాయేమో అనుకున్నా రా" అని వాడు, "నువ్వు OS అన్నావు కదా నువ్వు పే చేస్తావేమోలే అని తెగ మెక్కా" అని నేను.

ద్వైపాక్షిక చర్చలు మొదలయ్యాయి. ఇందాకటి దాకా "Bollywood నుండి వచ్చిన హీరోయిన్ లని చూసుకున్న ప్రొడ్యూసర్" లా కనిపించిన జిలేబీ బండివాడు, ఇప్పుడు కంటి కి ఖాన్ దాదా లా కనిపిస్తున్నాడు. కడుపు లో జిలేబీ లు కాషాయం అయిపోయాయి. ఈడ్చి తంతే ఇద్దరి దగ్గరా కలిపి 3 రూపాయలు లేవు. "సమ్యుక్తం గా ప్రొడ్యూస్ చేసినా లో బడ్జెట్ సినిమా కూడా తియ్యలేని చితికిపోయిన నిర్మాతల పరిస్థితి లా అయిపోయింది మా పని.

"ఏం చేద్దాం?" అన్నాడు వాడు. "డబ్బులు లేవు, రేపిస్తాం" అని చెప్పడానికి నోరు రావడం లా అంత గా తెలిసిన వాడు కాకపోవటం చేత."సార్!, పకోడీ గానీ, బజ్జీ గానీ పెయ్యమంటారా?", మిర్చి మీద ఉల్లిపాయ చల్లినట్టు షాప్ వాడు. ఇలా అడిగితే గానీ, వీళ్ళు నోరు తెరవరని అనుకున్నాడేమో.

ఇక లాభం లేదని బావ గాడు, "పర్స్ మర్చిపోయాం, పెళ్ళి తీసుకొస్తాం" అన్నాడు.

మేము స్టూడెంట్స్ లా కాక స్టువర్ట్ పురం దొంగల్లా కనిపించావో ఏమో, "అలా కాదు కానీ ఏదో ఒకటి పెట్టిపొండి ఇక్కడ" అన్నాడు.

ఒకటే సైకిల్ మీద వచ్చాం, అది ఇస్తే ఇంకొకళ్ళు పెళ్ళి డబ్బులు తీసుకుని రావడానికి లేదు. "సరే, నేను వుంటా ఇక్కడ, నువ్వెళ్ళి తీసుకురారా బాబాయ్ గాడి దగ్గరో, శ్రీరామ్ దగ్గరో" అన్నాడు వాళ్ళ ఇద్దరి ఇళ్ళూ అక్కడకి దగ్గరే అవ్వటం చేత.

సరే, అని మొదట బాబాయ్ వాళ్ళ ఇంటికెళ్ళా ,"లేదయ్యా, ఇంకా కాలేజ్ నుండి రాలా" అన్నారు వాళ్ళ అమ్మగారు. "అవునూ, నువ్వు కాలేజ్ నుండి వస్తూ, నన్ను అడుగుతున్నావేంటీ?" అంటూ అనుమానంగా చూసారు (చా! ఇక్కడ స్టువర్ట్ పురం బతుకైపోయింది).

"నాకు, ప్రాక్టికల్స్ లేవండి అందువల్ల ముందే వచ్చేసా" అని చెప్పి, సైకిల్ శ్రీరామ్ గాడి ఇంటి మీదకి తిప్పా, అక్కడెంత పరాభవం జరుగుతుందో అని భయపడుతూనే.

"శ్రీరామ్ వాళ్ళ బావ నెక్కించడనికి స్టేషన్ కి పెళ్ళాడయ్యా" అన్నారు వాళ్ళ అక్కయ్యగారు. ఈ ప్రహసనం లో ఓ అరగంట గడిచింది, అక్కడ వాడెన్ని తిప్పలు పడుతున్నాడో అనుకుంటూ, కుంటుకుంటూ, ఇక లాభం లేదని సైకిల్ నేరుగా మా రూమ్ పైపుకి తిప్పా.

అక్కడే తప్పా...

"మురుగ ఒకటి తలిస్తే మెగాస్టార్ ఇంకోటి తలచాడని", స్పీడు గా పెడుతున్న నేను ఎదురుగా వస్తున్న ఒక గేదెల గుంపు ను చూసి తడబడటం, అవి నన్ను, నా లాగే పెనుక వస్తున్న "వాహన మూక" ని చూసి భయపడటం, అందరూ పోలోమని అదుపు తప్పి గోతిలో పడటం ఒకేసారి జరిగాయి.

"దీని జిమ్మడ!! ఒక్క జిలేబీ కోసం మొహం వాస్తే, గూబేంటీ ఇలా గులాబ్ జామ్" అయిపోయింది అని తిట్టుకుంటూ చుసేసరికి బావగాడి డొక్కు సైకిల్, పరమ చెత్త సైకిల్ లా తయారయ్యింది. ముందు చక్రం కదలనని మొరాయించింది పైన మడ్గార్ రేకు, టైరు ఇంచుమించు కలిసిపోవటంతో.

"కొండ నాలిక్కి మందేస్తే వున్న నాలిక వూడిందని", అసలే డబ్బులు లేక చస్తుంటే దీని రిపైర్ ఒకటి ఇప్పుడు. దాన్ని లాక్కుంటూ సైకిల్ రిపైర్ షాప్ కి పట్టుకెళ్ళా.

"వుండు బాబూ, ఇప్పటికిప్పుడు అంటే కుదరదు అవతల చూడు ఒక దానికి over-oiling చెయ్యాలి, ఒకదానికి puncture వెయ్యాలి, ఇంకోదానికి bearings పోయాయి balls వెయ్యాలి" అంటూ ఆయన టాస్క్ లిస్ట్ చదివాడు.

"పోనీ, అద్దె సైకిల్ ఏమన్నా వుందా?" అన్నా ఆశ చావక. అన్నగారు సైకిల్ కి తెచ్చిన గుర్తింపు ఏమిటో అక్కడ తెల్సింది.

సరే, ఏం చేస్తాం అని కూలబడ్డా. సెల్ ఫోన్ ల యుగం కాదాయే, సందేసం చేరవేద్దామంటే. సరే, అని వాడికి బాగు చెయ్యమని చెప్పి "marathon 200 miles" మొదలెట్టా రూమ్ వైపుకి.

ఓ గంటకి పైగా గడిచింది..."Heroine Jet" రెడీ అయ్యింది.

ఎదురుగా వస్తున్న RTC బస్ లని కూడా పట్టించుకోకుండా, దారిలో వస్తున్న గేదెల మందకి, మేకల సమూహాలకీ మాత్రం importance ఇస్తూ, బండి (సైకిల్) జిలేబీ బండి వైపు దూసుకుపోయింది.

"అక్కడ బావ లేడు..."

కట్ చేస్తే, ఓ గంట తర్వాత, మస్తాన్ టీ షాప్ లో బావని ఒదారుస్తూ మిగతా మిత్రబృందం, కాఫీ అంటే కొడతారేమో అని కలవరపడుతూ చతికిలపడిన నేను.

ఎంత కీ రాకపోయేసరికి, పిసిగెత్తి, బాబాయిగాడు ఇంటికి బయలుదేరాడట. వాడికి ఇవ్వడానికి ఏమీ లేక చేతికున్న HMT వాచ్ ఇచ్చి బయలుదేరాడుట. అది వాడికి వాళ్ళ నాన్నగారు ఇంటర్ ఫస్ట్ క్లాస్ లో పాస్ అయినందుకు ఇచ్చిన బహుమతి అని చెపుతుండేవాడు. అలా తాకట్టు పెట్టి వస్తుంటే, "NRI కొడుకుని airport లో వదిలి వస్తున్న తలితండ్రుల్లా" కుమిలిపోయాడట.

"ఇంకాసేపు ఆగలేకపోయావు రా నే వచ్చేవాడిని గదా" అంటే, చర్రున లేచాడు, "ఎంత సేపురా" అని., అవతల క్లాస్ మేట్స్ (అమ్మాయిలు) ఇద్దరు ఎదురుగుండా ఫాన్సీ స్టోర్స్ లోకి వెళ్ళారుట, పీడు తినకుండా బండి పక్కనే పొట్లాలు కట్టే వాడిలా నుంచుని వుండటంతో అదోరకంగా చూసారట షాప్ లో వున్నంత సేపూ.

"తలకొట్టేసినట్టు అయ్యిందిరా, ఇంకెంత మంది తెలిసినవాళ్ళు వస్తారో అని, టెన్షన్ పడి చచ్చారా" అన్నాడు.

మొత్తానికి బాబాయి గాడు ఇంట్లో వుండటం, డబ్బులు కట్టి HMT వెనక్కి తీసుకోవడంతో కథా వేదిక మస్థాన్ షాప్ కి మారింది.

ఆ విధం గా జిలేబీ మాకు కొన్ని పాఠాలు నేర్పింది.

మొన్న ఒంగోలు ట్రిప్ లో అటువైపు నుండి వెడుతూ చూసాం...అక్కడ బండి లేదు కానీ, జ్ఞాపకాలు మిగిలాయి. ఇప్పుడు బావ కూడా ఆ HMT వాచ్ పెట్టడం లేదు, జిలేబీ దెబ్బ కి బయపడి కాదు, 4,5 ఏళ్ళ క్రితం శిష్య పరమాణువులు వెళ్ళిపోతూ ఇచ్చిన "టైటాన్" ని మర్చిపోకుండా వుంచుకోవాలని అది పెట్టుకుంటున్నాడు.

* * * End * * *

---

మీ సూచనలూ, సలహాలు రచయిత పార్థు కి తెలియచేయండి.
మీ అభిప్రాయాలు రచ్చబండ లో తెలియచేయండి